

# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

## నిజామాబాద్

## కామారెడ్డి

గురువారం 15 జనవరి 2026 4 పేజీలు






# సూర్యుడు మకర రాశిలోకి ప్రవేశమే

# మకర సంక్రాంతి

- ఆధ్యాత్మిక శుద్ధికి ప్రతీక కనుమ
- వాకిట్లో ముగ్గులు... వంటింట్లో పిండి వంటలు
- సంక్రాంతి శోభ సంతరించుకున్న గ్రామాలు

సూర్య నిజామాబాద్ ప్రతినిధి

సంక్రాంతి, లేదా మకర సంక్రాంతి, హిందువుల ముఖ్యమైన పంటల పండుగ. ఇది జనవరిలో సూర్యుడు మకరరాశిలోకి ప్రవేశించినప్పుడు జరుపుకుంటారు. ఇది ఉత్తరాయణ పుణ్యకాల ప్రారంభం, శుభకాలం, ఆధ్యాత్మిక శుద్ధికి ప్రతీక. ఈ పండుగ భోగి, సంక్రాంతి, కనుమ అనే మూడు రోజులు ఘనంగా జరుగుతుంది. దీనిలో భోగి మంటలు, పిండివంటలు, కొత్త బట్టలు, ముగ్గులు, పశువుల పూజ, దానధర్మాలు, సూర్యారాధన ఉంటాయి. ఇది చెడుపై మంచికి విజయాన్ని సూచిస్తుంది. పంటలు చేతికొచ్చే సమయం కాబట్టి ఇళ్ళన్నీ సంపదతో కళకళలాడతాయి. నేడు మకర సంక్రాంతి పర్వదినం సందర్భంగా గ్రామాల్లో పండుగ శోభ సంతరించుకుంది. 2లో



## ఘనంగా బాన్సువాడలో సంక్రాంతి కైట్ ఫెస్టివల్

- సాంప్రదాయ దుస్తుల్లో పోచారం...
- గాలిపటాలు ఎగరవేయడంలో ఉత్సాహం.

సూర్య బాన్సువాడరూరల్

సంక్రాంతి పండుగ సంబరాల్లో భాగంగా బాన్సు వాడ పట్టణం లోని వీక్లీ మార్కెట్ గ్రౌండ్‌లో నిర్వహించిన కైట్ ఫెస్టివల్ (పతంగుల పండుగ) పట్టణ ప్రజలు,చిన్నారులతో ఉత్సాహంగా జరిగింది.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహా దారులు,బాన్సువాడ శాసనసభ్యులు పోచారం శ్రీనివాస్ రెడ్డి సాంప్రదాయ దుస్తుల్లో ముఖ్య అతిథిగా పాల్గొని చిన్నారులతో కలిసి పతంగులను ఎగురవేశారు.రాష్ట్ర ఆగ్రోస్ ఛైర్మన్ కాసుల బాలరాజు కూడా ఈ వేడుకలో పాల్గొని ప్రజలతో మమేకమయ్యారు.పిల్లలు,యువకు లు, పెద్దలు పెద్ద సంఖ్యలో హాజరై రంగు రంగుల పతంగులతో ఆకాశాన్ని అలంకరించారు.పండుగ వాతావరణంలో సంగీతం,ఆనందం,ఉల్లాసం వెల్లి విరిసింది.అనంతరం బాన్సువాడ నుండి పండరి పూర్‌కు పాదయాత్రగా వెళ్తున్న భక్తుల బృందానికి పట్టణం లోని పాత బాన్సువాడ హనుమాన్ మందిరం వద్ద పోచారం శ్రీనివాస్ రెడ్డి, కాసుల బాలరాజు జెండా ఊపి పాదయాత్రను ప్రారంభిం చారు.కార్యక్రమాలలో స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు,కార్యకర్తలు,భక్తులు, పట్టణ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయ వంతం చేశారు.



## కామారెడ్డి ఏఎస్పీ చేతుల మీదుగా నేటి దినపత్రిక సూర్య క్యాలెండర్ ఆవిష్కరణ

సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి



కామారెడ్డి జిల్లా కేంద్రంలో ఎఎ స్పి చైతన్య రెడ్డి చేతుల మీదుగా నేటి దినపత్రిక సూర్య క్యాలెండర్ ను బుధవారం రోజున ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజలకు ప్రభుత్వానికి సమాచారాన్ని అందించడమే సూర్య దినపత్రిక కృషి చేస్తుందని అన్నారు. ఇకముందు ప్రజలకు ప్రభుత్వానికి మరింత సమాచారాన్ని అందించే విధంగా కృషి చేయాలని ఆమె కోరారు ఈ కార్యక్రమంలో కామారెడ్డి జిల్లా ప్రతినిధి సిద్ధిరాములు జర్నలిస్టులు నర్సింలు దేవసేన సాయిలు జర్నలిస్టు సంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.






## జిల్లా పోలీస్ కార్యాలయంలో అంబరాన్నంటిన

# భోగి, సంక్రాంతి సంబరాలు

- జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర, ఆధ్వర్యంలో 'కైట్ ఫ్లయింగ్ ఫెస్టివల్ ఘనంగా నిర్వహణ
- అధికారులు, సిబ్బంది, కుటుంబ సభ్యులతో కలిసి పతంగులు ఎగురవేసిన జిల్లా ఎస్పీ

సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి

భోగి, సంక్రాంతి పండుగను పురస్కరించుకొని కామారెడ్డి జిల్లా పోలీస్ కార్యాలయ మైదానంలో పండుగ వాతావరణం నెలకొంది. జిల్లా ఎస్పీ . రాజేష్ చంద్ర, ఆధ్వర్యంలో "కైట్ ఫ్లయింగ్ ఫెస్టివల్ (మిగతా 2లో)



# సూర్యుడు మకర రాశిలోకి ప్రవేశమే మకర సంక్రాంతి

**సూర్య నిజామాబాద్ ప్రతినిధి**

పండుగ ప్రాముఖ్యత ఉత్తరాయణ పుణ్యకాలం దక్షిణాయణం ముగిసి, ఉత్తరాయణం ప్రారంభమయ్యే పవిత్రమైన సమయం కావున ఈ రోజును దేవతల రోజుగా భావిస్తారు. సూర్యుడు మకర రాశిలోకి ప్రవేశించే రోజు పొంగలి వండి, పితృదేవతలకు తర్పణాలు వదులుతారు. కొత్త బట్టలు ధరిస్తారు. పశువులకు, ముఖ్యంగా ఆవులకు, ఎద్దులకు పూజలు చేస్తారు. మాంసాహార ప్రియులకు ప్రత్యేక వంటకాలు ఉంటాయి.నదీ స్నానాలు, దానధర్మాలు, సూర్యారాధన, ఇంటి ముందు ముగ్గులు వేయడం, కొత్త అల్లుళ్ళను ఆహ్వానించి, ఆనందంగా గడపడం వంటివి సంక్రాంతి సంప్రదాయాలు. రైతులకు పంట చేతికొచ్చే సమయం, అందుకే ధాన్యంతో సంపద నిండి ఉంటుంది. కుటుంబ సభ్యులందరూ కలిసి ఆనందంగా గడిపే పండుగ, ఉమ్మడి కుటుంబ స్ఫూర్తిని గుర్తుచేస్తుంది. వివాహాలు, ఇతర శుభకార్యాలకు మంచి సమయం ప్రారంభమవుతుంది. ఈ విధంగా సంక్రాంతి పండుగ ఆధ్యాత్మికత, సంప్రదాయాలు, కుటుంబ బంధాలు, పంటల సంబరాల కలయికగా పేర్కొంటారు.



## జిల్లా పోలీస్ కార్యాలయంలో అంబరాన్ని అంటిన భోగి, సంక్రాంతి సంబరాలు

**(మొదటి పేజి తరువాయి)**

(పతంగుల పండుగ) ను అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో జిల్లా ఎస్పీ తమ కుటుంబ సభ్యులతో కలిసి పాల్గొని సందడి చేశారు.కార్యక్రమం ప్రారంభంలో జిల్లా ఎస్పీ సంప్రదాయబద్ధంగా భోగి మంటను వెలిగించి, జిల్లా ప్రజలకు, పోలీస్ సిబ్బందికి సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం మైదానంలో ఏర్పాటు చేసిన పతంగుల పండుగలో జిల్లా అడిషనల్ ఎస్పీ, కామారెడ్డి ఏఎస్పీ, ఇతర పోలీస్ అధికారులు, సిబ్బంది తమ కుటుంబ సభ్యులతో కలిసి పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అందరూ కలిసి రంగురంగుల పతంగులను ఎగురవేస్తూ ఆనందోత్సాహాల మధ్య సంక్రాంతి సంబరాలను ఘనంగా జరుపుకున్నారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, పండుగలు మన సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతిబింబమని, ఇలాంటి వేడుకలు పోలీస్ కుటుంబాల మధ్య ఐక్యతను, పరస్పర స్నేహాన్ని మరింత బలోపేతం చేస్తాయని అన్నారు. నిరంతరం విధుల్లో నిమగ్నమయ్యే పోలీస్ సిబ్బందికి ఈ తరహా కార్యక్రమాలు మానసిక ఉల్లాసాన్ని, కొత్త ఉత్సాహాన్ని అందిస్తాయని పేర్కొన్నారు.అదేవిధంగా పతంగులు ఎగురవేసే సమయంలో చైనీస్ మాంజా లేదా నైలాన్ మాంజా వాడకూడదని స్పష్టం చేశారు. అవి పక్షులకు మాత్రమే కాకుండా, వాహనదారుల ప్రాణాలకు కూడా తీవ్రమైన ముప్పుగా మారతాయని హెచ్చరించారు. ప్రజలంతా కేవలం కాటన్ త్రెడ్ (నూలు దారం) మాత్రమే ఉపయోగించాలని విజ్ఞప్తి చేశారు.పండుగలు ఆనందాన్ని పంచాలి గానీ విషాదాన్ని మిగల్చకూడదని, సంప్రదాయాలను గౌరవిస్తూ భద్రతా నియమాలను పాటించాలన్నారు. ప్రతి కుటుంబం సురక్షితంగా, ఆనందంగా ఉండాలన్నదే పోలీస్ శాఖ సంకల్పమని జిల్లా ఎస్పీ గారు తెలిపారు.ఈ కార్యక్రమంలో కామారెడ్డి అడిషనల్ ఎస్పీ (అడ్మిన్) కె. నరసింహ రెడ్డి, కామారెడ్డి ఏఎస్పీ బి. చైతన్య రెడ్డి, ఆర్ఐలు సంతోష్ కుమార్, కృష్ణ, ఆర్ఎస్ఐలు, జిల్లా పోలీస్ సిబ్బంది మరియు వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## పండుగ పూట పరేషాన్ ! ప్రజల ప్రాణాలు తీస్తున్న చైనా మాంజా?

**సూర్య కామారెడ్డి టౌన్**



కామారెడ్డి పట్టణంలో విద్యానగర్ ప్రాంతంలో 80 ఫీట్ల రోడ్డు ప్రధాన రహదారికి రెండు రోడ్లకు అనుకున్నటువంటి లింకు రోడ్డు చాలా వాహనాలు వస్తూపోతూ ఉంటాయి పండగపూట హాలిడేస్ కావడంతో పిల్లలు చైనా మాంజను కొనుగోలు చేసి గాలిపటాలతోని ఆడుకోవడంలో అక్కడక్కడ చైనా మాంజా వుందో తెలియని పరిస్థితిలో వాహనదారులకు మెడకు చెవుకు చేతులకు శరీరంలో ఎక్కడ తగిలి కోస్తుందో తెలియని పరిస్థితిలో ఉన్నది.. ఇది ఇలా ఉంటే పోలీసులు ఎంతో అవేర్నెస్ కల్పించి వారికి అవగాహనతో చాలా కఠిన చర్యలు తీసుకుంటామని చెప్పినా గాని వినకుండా కొందరు వ్యాపారస్తులు చైనా మాంజితో వ్యాపారం చేసి ప్రజల ప్రాణాలను బలిగొంటున్నారు దీనిపై అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలని బాధితులు మేధావులు సామాజికవేత్తలు తీవ్రంగా ఖండించారు.

## అధికారంలో లేకున్నా ప్రజాసేవకు సైఅంటూ..

**సూర్య కామారెడ్డి టౌన్**



కామారెడ్డి మున్సిపల్ లోని 6వ వార్డు సరం పల్లి గ్రామంలో అమృత్ స్కీం ద్వారా పైపులైను లేని గల్లీలలో మాజీ కౌన్సిలర్ ఆకుల రూప రవికుమార్ దగ్గరుండి పైప్లైన్ వేయించడం జరిగింది , దీనిలో కొత్తూరు పెద్ద సాయిలు గొడుగు శ్రీనివాస్ అంజన్ కుమార్ మామిండ్ల అశోక్ గుడిసె గోపి కాలనీవాసులు పాల్గొన్నారు.

## వాలీబాల్ విజేత కామారెడ్డి టీం

**సూర్య,లింగంపేట్**



లింగంపేట్ మండలంలోని మోతే గ్రామంలో నిర్వహించిన వాలీబాల్ జిల్లా స్థాయి టోర్నమెంట్‌లో కామారెడ్డి జట్టు విజేతగా గెలుపొందగా ద్వితీయ స్థానంలో తాడ్వాయి జట్టు నిలిచిందని బుధవారం గ్రామ సర్పంచ్ సుజాత అశోక్ రావ్ తెలిపారు.గ్రామంలో 3 రోజులు నిర్వహించిన వాలీబల్ టోర్నమెంట్ లో వివిధ గ్రామాల నుండి వచ్చిన 40 టీంలు పాల్గొన్నాయని పేర్కొన్నారు. వాలీబాల్ టోర్నమెంట్ లో గెలుపొందిన విజేతలకు సర్పంచ్ చేతుల మీదుగా ట్రోపిని అందజేశారు.ఈ వాలీబాల్ క్రీడాలో మంచి క్రీడా నైపుణ్యం ప్రదర్శించిన క్రీడాకారులను సర్పంచ్,గ్రామ పెద్దలు అభినందించారు.

## సంక్రాంతి సందర్భంగా రాజంపేటలో వాలీబాల్ పోటీల ప్రారంభం

**సూర్య రాజంపేట**



రాజంపేట గ్రామంలో బుధవారం సంక్రాంతి పండుగను పురస్కరించుకుని గ్రామ యువత కోసం వాలీబాల్ పోటీలను ఘనంగా నిర్వహించారు. ఈ పోటీలను గ్రామ సర్పంచ్ దుబ్బని శ్రీకాంత్ ప్రారంభించారు. గ్రామ యువతలో క్రీడా స్ఫూర్తిని పెంపొందించడమే లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ఆయన తెలిపారు. ఈ వాలీబాల్ పోటీల్లో రాజంపేట గ్రామానికి చెందిన మొత్తం 10 జట్లు పాల్గొని ఉత్సాహంగా పోటీపడ్డాయి. క్రీడల ద్వారా యువత ఆరోగ్యంగా ఉండడంతో పాటు ఐక్యత, క్రమశిక్షణ అలవడుతుందని సర్పంచ్ అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువకులు, క్రీడాభిమానులు పాల్గొని పోటీలను విజయవంతం చేశారు.

## ఘనంగా గోదాదేవి శ్రీ రంగనాథ స్వామి వారి కల్యాణ మహోత్సవం

**సూర్య బాల్కొండ:**



బాల్కొండ మండలం జలాల్ పూర్ గ్రామంలో జరిగిన గోదాదేవి శ్రీ రంగనాథ స్వామి వారి కళ్యాణ మహోత్సవానికి విచ్చేసినటువంటి. ప్రముఖులు తెలంగాణ కో-ఆపరేటివ్ యూనియన్ చైర్మన్. మానాల మోహన్ రెడ్డి,భూగర్భ జలాల గనుల శాఖ చైర్మన్ ఈరవత్రి అనిల్, ఆర్మూర్ రూరల్ సీఐ శ్రీధర్ రెడ్డి . బాల్కొండ ఎస్సై శైలేందర్,బాల్కొండ ఎమ్మార్వో శ్రీనివాస్. స్వామివారి అమ్మవారి కళ్యాణాన్నివీక్షించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు. స్థానిక సర్పంచ్ గుండేటి మోహన్ రెడ్డి. ఆలయ కమిటీ చైర్మన్ నర్సారెడ్డి. వైస్ చైర్మన్ ఎంబరి ఆనంద్. ఉపసర్పంచ్ మూగ భోజన్న. ఆలయ కమిటీ సభ్యులు విడిసి సభ్యులు. జలల్ పూర్ గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ముప్కాల్‌లో పతంగుల దుకాణాల తనిఖీ

**సూర్య బాల్కొండ /ముప్కాల్**



భోగి, సంక్రాంతి పండుగను పురస్కరించుకుని వివిధ వ్యాపార దుకాణాలను బుధవారం రోజు ఎస్ఐ కె.కిరణ్ పాల్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. గాలిపటలను ఎగిరివేసే సమయంలో (చైనా మంజా) వాడకం సరైంది కాదని అన్నారు. ప్రమాదకరమైన చైనా మంజా వాడకం పట్ల జాగ్రత్తలు వహించాలని అన్నారు. అమ్మిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా హెచ్చరించారు.

## మతిస్థిమితం లేక వ్యక్తి మృతి

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



కామారెడ్డి మండలంలోని ఉగ్రవాయి గ్రామ శివారులో ఫోటోలోని వ్యక్తి గత నాలుగైదు రోజులుగా ఉగ్రవాయి గ్రామ శివారులో సంచరించి నాడు, దాంతో ఆ గ్రామస్తులు అతని ఆరోగ్య పరిస్థితి సరిగా లేకపోవడంతో కామారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రిలో అడ్మిట్ చేయించినారు, చికిత్స పొందుతూ బుధవారం రోజున ఉదయం ఈ గుర్తు తెలియని వ్యక్తి మరణించినాడు. ఈ వ్యక్తి యొక్క వయసు అందగా 35 నుంచి 40 సంవత్సరాల వరకు ఉంటుంది. ఈ వ్యక్తిని ఎవరైనా గుర్తు పడితే దేవునిపల్లి పోలీస్ స్టేషన్లో సంప్రదించగలరు. ఈ వ్యక్తి మతిస్థిమితం లేకుండా సంచరించేవాడని తెలిసింది.

## చైనా మాంజా అమ్ముతున్న వ్యక్తులపై హత్యాయత్నం కేసు నమోదు

**సూర్య ఇందూర్:**



ఆర్మూర్ పట్టణంలో నమ్మదగిన సమాచారం మేరకు ప్రభుత్వం నిషేధించిన చైనీస్ మాంజ అమ్ముతున్న రన్నా పోలీసులకు వచ్చిన సమాచారం మేరకు సాయి కృష్ణ షాపు ను తనిఖీ చేయగా అట్టి షాపులో 19 చైనా మాంజా బండిల్స్ దొరికినవి అట్టి చైనా మాంజా 19 బాండిల్స్ లను జప్తు చేసుకొని యజమాని నారాయణ, రవిలను అదుపులోకి తీసుకొని విచారించగా అతను నిజామాబాద్ లో హోల్సేల్ గా అమ్ముతున్న జహీర్ ఖాన్ అనే వ్యక్తి నుండి కొని తెచ్చినట్లు చెప్పడం జరిగింది వీరి ముగ్గురిపై క్రిమినల్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సత్యనారాయణ గౌడ్ ఎస్‌హెచ్‌ఓ ఆర్మూర్ టౌన్ తెలిపి నారు. పట్టుకున్న చైనా మాంజా విలువ 18 వేల రూపాయలు కలవు ఎవరైనా చైనా మాంజా అమ్మితే అలాంటి వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకొని బడతాయని తెలియజేయుచున్నాను.

## వేల్పూర్ లో ఘనంగా భోగి పండుగ

**సూర్య వేల్పూర్**



వేల్పూర్ మండల కేంద్రంలోని భోగి పండుగను ఘనంగా నిర్వహించుకున్నారు. కాలనీలో భోగి మంటలను కాలుస్తూ అందరూ సుఖ సంతోషాలతో సమృద్ధి పంటలతో సంతోషంగా ఉండాలని ఇప్పటివరకు జీవితంలో వచ్చిన కష్ట నష్టాలను తగ్గించుకోవడానికి భోగిమంటలను కాల్చడం వెనుక ఆంతర్యం ఇదేనని తెలిపారు. చిన్న పెద్ద అంతా కలిసి సంతోషంగా నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు పెద్దలు పిల్లలు పాల్గొన్నారు.

## అయ్యవారిపల్లిలో ముగిసిన వాలీబాల్ పోటీలు

**సూర్య- బిక్కనూర్**

మండలంలోని అయ్యవారిపల్లిలో సంక్రాంతి సంబరాలలో భాగంగా గ్రామాభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన వాలీబాల్ పోటీలు బుధవారం ముగిసాయి. ఈ సందర్భంగా విజేతలకు నగదు బహుమతితో పాటు షీల్డ్ లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామాభివృద్ధి కమిటీ అధ్యక్షుడు నర్సింలు, సర్పంచ్ సత్యం, ఉపసర్పంచ్ స్వామి, బీజేపీ పార్టీ గ్రామ అధ్యక్షుడు రాజేందర్, గ్రామ ముదిరాజ్ సదర్ సంఘ ప్రతినిధి జాలాకిషన్, క్రీడాకారులు పాల్గొన్నారు

## మాల్ తుమ్మెదలో ఉత్సాహంగా ప్రారంభమైన క్రికెట్ టోర్నమెంట్

**సూర్య , నాగిరెడ్డిపేట్**



మండలంలోని మాల్ తుమ్మెద గ్రామంలో సంక్రాంతి పండుగను పునస్కరించుకొని గ్రామానికి చెందిన బారాది నరేందర్ రెడ్డి, ఆయన తండ్రి బారాది గోపాల్ రెడ్డి జ్ఞాపకార్థం క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించినట్లు తెలిపారు. ఈ క్రికెట్ టోర్నమెంటును మాల్ తుమ్మెద గ్రామంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి పోటీలను ప్రారంభించారు. ఈ క్రికెట్ టోర్నమెంట్లో 10 జట్లు పాల్గొన్నట్లు విజేతులైన జట్టుకు కప్స్ షీల్డ్స్ బహుమతులను ప్రధానం చేసినట్లు క్రికెట్ టోర్నమెంట్ నిర్వాహకుడు బారాది నరేందర్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు విట్టల్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, సుధాకర్, వెంకట్ రెడ్డి, వివిధ గ్రామాల క్రీడాకారులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# సంక్రాంతి పండుగ సందర్భంగా సామూహిక ముగ్గుల పోటీలు నిర్వహణ.

**సూర్య,బీర్కూర్.**

బీర్కూరు మండలంలోని రైతు నగర్ గ్రామంలో సంక్రాంతి పండుగను పురస్కరించుకుని సామూహిక ముగ్గుల పోటీలను నిర్వహించారు. మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని ముగ్గుల పోటీలలో పాల్గొన్నారు. ప్రతి సంవత్సరం సామూహిక ముగ్గుల పోటీలు నిర్వహిస్తామని గెలిచిన వారికి బహుమతులు అందజేస్తామని నిర్వాహకులు తెలిపారు. వివిధ ప్రాంతాలలో స్థిరపడిన కుటుంబాలు సంక్రాంతి పండుగకు గ్రామానికి చేరుకుంటామని గ్రామస్తులు తెలిపారు.



**- జన్మభూమి ట్రస్ట్ ఆధ్వర్యంలో పోటీలు నిర్వహణ.**

జన్మభూమి ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం పోటీలు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తుంటామని నిర్వాహకులు తెలిపారు. మద్దినేని నాగేశ్వరరావు మాట్లాడుతూ గత 14 సంవత్సరాలుగా జన్మభూమి ట్రస్ట్ ద్వారా గ్రామంలో ఎన్నో కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని వివిధ దేశాలలో స్థిరపడిన బంధువులు అందరూ ఏకమై గ్రామంలో పండుగను జరుపుకుంటామని తెలియజేశారు. ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని ఈ పోటీలు మూడు రోజులపాటు జరుగుతాయని ఆయన తెలిపారు. గ్రామంలో ప్రతి ఒక్కరు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా ఆయన తెలిపారు.

## సంక్రాంతి ముగ్గుల పోటీలను నిర్వహించిన సర్పంచ్

**సూర్య రెంజల్**



సంక్రాంతి పండుగను పురస్కరించుకొని చిన్నారులకు మరియు విద్యార్థినిలకు ముగ్గుల పోటీలను నిర్వహించినట్లు సర్పంచ్ డాక్టర్ తెలంగాణ శంకర్ తెలిపారు. బుధవారం రెంజల్ మండలంలోని తాడిబిలోలి గ్రామ పంచా యతీ కార్యాలయ ఆవరణలో సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని ముగ్గుల పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ... మన సంస్కృతి, సాంప్రదాయాలను మర్చిపోకుండా పండుగలను అంగరంగ వైభవంగా జరుపుకోవాలన్నారు. ముగ్గుల పోటీలను నిర్వహిం చగా ప్రథమ అనన్య, ద్వితీయ ప్రతిభ లుకు బహుమతులను అందజేశారు. ముగ్గుల పోటీలలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి బహుమతులను అందజేశారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ కుద్దుస్, వార్డ్ సభ్యులు సుజాత, జమున, సాయమ్మ, నరేష్, భాస్కర్, కారోబార్ అనంతయ్య గ్రామ పెద్దలు అబ్బయ్య, మల్ల సాయిలు తదితరులు ఉన్నారు.

## ప్రారంభమైన సంక్రాంతి సంబరాలు

**సూర్య వేల్పూర్**



వేల్పూర్ మండలంలోని సంక్రాంతి పండుగ సంబరాలు ప్రారంభమయ్యాయి. మొదటి రోజు భోగి పండుగను ఘనంగా నిర్వహించుకున్నారు. ప్రతి ఇంటిలోనూ పిండి పదార్థాలు చేసుకొని పిల్లలతో సంతోషంగా గడిపారు. పిల్లలకు భోగి పండ్లు పోసి ఆశీర్వచనాలు అందజేశారు. గ్రామాల్లో దేవాలయాలో ప్రజలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. పిల్లలు పతంగులను కొనుగోలు చేసి ఎగరవేసుకుంటూ సంతోషంగా గడిపారు. కొన్ని గ్రామాల్లో ముగ్గుల పోటీలను నిర్వహించారు. నేడు సంక్రాంతి పండుగను నిర్వహించుకుంటామని తెలిపారు.

## సంక్రాంతి పండగ సందర్భంగా గాలిపటాల పంపిణీ.

**సూర్య,బీర్కూర్.**

సంక్రాంతి పండుగ సందర్భంగా గ్రామ ఉపసర్పంచ్ పరమేశ్ పంతులు ఆధ్వర్యంలో చిన్నారులకు గాలిపటాలు పంపిణీ చేశారు. గ్రామంలోని గాంధీ చౌక్ హనుమాన్ ఆలయం వద్ద ఉపసర్పంచ్ పరమేశ్ పంతులు, వార్డు సభ్యులు పిల్లలకు గాలిపటాలను పంపిణీ చేసి పండుగ ప్రాముఖ్యతను తెలియజేశారు. గ్రామ ప్రజలకు భోగి, సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఉపసర్పంచ్ పరమేష్ పంతులు మాట్లాడుతూ భోగి పండగ అంటే చల్లని వాతావరణం నుండి వెచ్చదనం పొందడానికి ఇంట్లోని ప్రకృతి సిద్ధమైనవి భోగి మంటలో వేసి వెచ్చదనాన్ని పొందుతారని, చిన్న పిల్లలకు ఇష్టమైన గాలిపటాలను ఎగురవేస్తూ ఆనందాన్ని పొందుతారని ఆయన తెలిపారు. ప్రతి ఒక్కరి జీవితాల్లో వెలుగులు నింపాలని, పాడిపంటల్లో లాభాలు చేకూరాలని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ వైస్ చైర్మన్ యామారాములు, కాంగ్రెస్ పార్టీ నాయకులు మేకల విట్టల్, శశికాంత్, అవారి గంగారం, సందీప్, హైమద్, కొరిమేరఘు, ప్రశాంత్, శంకర్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.



## అయ్యప్ప స్వామికి అభిషేక కార్యక్రమం

**సూర్య వేల్పూర్**



వేల్పూర్ మండల కేంద్రంలోని అయ్యప్ప స్వామి ఆలయంలో అభిషేక కార్యక్రమాన్ని తంగుడిగే పవన్ శర్మ బ్రాహ్మణోత్తములచే అభిషేక కార్యక్రమాన్ని నిర్వహించారు. అయ్యప్ప స్వాములు ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారికి హారతులు అభిషేకాన్ని నిర్వహించారు. హరిహరసుత అయ్యప్ప స్వామి ఆలయంలో మకర సంక్రాంతి సందర్భంగా ఈ పూజల నిర్వహించనున్నట్లు తెలిపారు. దీనితోపాటు సాయంత్రం 6 గంటలకు మకర జ్యోతి దర్శనం దివ్యమైనటువంటి పది నెట్లెంబడి నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో అయ్యప్ప స్వాములు గ్రామ ప్రజలు అయ్యప్ప స్వామిని దర్శించుకున్నారు.

## మృతి చెందిన వానరం.. సాంప్రదాయ పద్ధతుల్లో అంత్యక్రియలు..

**సూర్య-నవీపేట్**



విద్యుత్ ప్రమాదంలో మృతి చెందిన వానరానికి గ్రామస్తులు బుధవారం అంత్యక్రియలు నిర్వహించారు. మండల కేంద్రంలో ఈ ఘటన చోటు చేసుకుంది. దర్యాపూర్ హనుమాన్ ఆలయం వద్ద మంగళవారం ఉదయం విద్యుత్ ప్రమాదంలో గాయాలైన వానరానికి స్థానిక ఉప సర్పంచ్ నవీన్ రాజ్ యువకులతో కలిసి పశు వైద్యుల చేత వైద్య సేవలు అందించినప్పటికీ ఫలితం లేకపోగా రాత్రి 10 గంటల సమయంలో వానరం మృతి చెందింది. బుధవారం ఉదయం హిందూ సాంప్రదాయ పద్ధతుల్లో వానరానికి ప్రత్యేక పూజలు చేసి అంతిమయాత్ర నిర్వహించి గ్రామ శివారులో అంత్యక్రియలు పూర్తిచేసి మానవత్వం చాటుకున్నారు. ఉప సర్పంచ్ మాట్లాడుతూ. విద్యుత్ ప్రమాదంలో గాయపడి మృతి చెందిన వానరానికి గ్రామ యువకుల సహకారంతో హిందూ సాంప్రదాయ ప్రకారం అంత్యక్రియలు పూర్తి చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పునాది ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ సంస్కృతి సంప్రదాయాలను కాపాడాలి

**సూర్య- ఐక్యనూర్**

ప్రతి ఒక్కరూ మన సంస్కృతి సాంప్రదాయాలను గౌరవిస్తూ కాపాడు కోవాలని, మండల కేంద్రానికి చెందిన ఎన్ఆర్ఐ పెద్దబచ్చాగారి మైత్రేయి శ్రీధర్ రెడ్డి చెప్పారు. సంక్రాంతి సంబరాలలో భాగంగా మండలంలోని కాచాపూర్ గ్రామంలో బుధవారం ముగ్గుల పోటీలను ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన యువతులు, మహిళలు పెద్ద సంఖ్యలో ముగ్గుల పోటీలలో పాల్గొన్నారు. సంస్కృతి ఉట్టిపడేలా పలువురు మహిళలు ముగ్గులు వేసి రంగులతో అందంగా ముస్తాబు చేశారు. మహిళలు వేసిన ముగ్గులు గ్రామస్తులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా ఎన్ఆర్ఐ పెద్దబచ్చాగారి మైత్రేయి మహిళలను అభినందించి వారికి బహుమతులు ప్రధానం చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ జ్యోతి సంతోష్ గౌడ్, వార్డు సభ్యులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## సంక్రాంతి పండుగ - ఆనందం ఐక్యత కృతజ్ఞత పండుగ.

**సూర్య మోపాల్**



సంక్రాంతి ముఖ్యమైన సాంప్రదాయ పండుగలలో ఒకటి, ముఖ్యమైన రైతులకు ఇది అత్యంత ప్రాధాన్యత గల పండుగ సూర్యుడు ధనురాశి నుంచి మకరరాశిలోకి ప్రవేశించే రోజును మకర సంక్రాంతిగా జరుపుకుంటారు. పంటలు కోసి ఇంటికి చేరే కాలం కావడంతో రైతులు ఆనందంగా ఈ పండుగను జరుపుకుంటారు. భూమి, పశువులు, ప్రకృతి పట్ల కృతజ్ఞతలు తెలుపుతారు. సూర్యుడు ఉత్తరాయణం లోకి ప్రవేశించడం శుభ సూచకంగా భావిస్తారు. ఈ రోజు చేసిన దానాలు, పూజలు ఫలప్రద దామని నమ్మకం. ఇళ్ల ముందు ముగ్గులు వేయడం, భోగి మంటలు, గొబ్బెమ్మలు పెట్టడం, పశువులకు పూజలు చేయడం. పతంగులు ఎగ రేయడం, బంధువుల కలయిక, పల్లె పండుగ వాతావరణం సంక్రాంతికి ప్రత్యేకత, సంక్రాంత్రి ఆనందం, ఐక్యత కృతజ్ఞతల పండుగగా ప్రతి ఇంటిని వెలిగిస్తుంది.

## అంత్యక్రియలకు చేయూతనిచ్చిన లయన్స్ క్లబ్

**సూర్య మోర్తాడ్**



అంత్యక్రియలకు డబ్బులు లేక ఇబ్బందులు పడుతున్న ఒక కుటుంబానికి మోర్తాడ్ లయన్స్ క్లబ్ చేయూతను అందించింది. మోర్తాడ్ మండల కేంద్రానికి చెందిన వడ్ల నర్సయ్య, భార్య లక్ష్మీ మంగళవారం రాత్రి అనారోగ్యంతో మరణించింది. అసలే పేద కుటుంబం కావడంతో మృతి చెందిన లక్ష్మి అంత్యక్రియలు చేయడానికి డబ్బులు లేకపోవడంతో నర్సయ్య కుటుంబం ఇబ్బందులు పడ్డారు.. విషయం తెలుసుకున్న మోర్తాడ్ లయన్స్ క్లబ్ అధ్యక్షుడు పబ్బ సంజీవ్ వెంటనే స్పందించి తోటి లయన్స్ క్లబ్ సభ్యులతో సంప్రదించి 5 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని నర్సయ్య కుటుంబానికి అందజేశారు. బంధువులు, స్నేహితులు, కుల సంఘ సభ్యులు కూడ కొంతమేర చేయూత అందించడంతో లక్ష్మీ అంత్యక్రియలు నిర్వహించారు. ఈ కార్యక్రమం లో కోశాధికారి నిమ్మ రాజా రెడ్డి, క్లబ్ సభ్యులు రాజ్ పాల్, ఎలాల భూమా రెడ్డి, వాంకరి శ్రీనివాస్, కుల సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## సంక్రాంతి పండుగ ప్రతి ఒక్కరి జీవితాల్లో వెలుగులు నింపాలి.

**- సర్పంచ్ ధర్మ తేజ.**

**సూర్య,బీర్కూర్**



సంక్రాంతి పండుగ ప్రతి ఒక్కరి జీవితాల్లో వెలుగులు నిండాలని సర్పంచ్ ధర్మతేజ తెలిపారు. బీర్కూర్ మండల కేంద్రంలోని రంగాజీ నగర్ కాలనీలో ఏర్పాటు చేసిన వేడుకలలో ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. సూర్యోదయానికి ముందే ఏర్పాటు చేసిన భోగిమంటల కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. భోగి పండుగ అనేది సూర్యోదయానికి ముందుగా పాత వస్తువులను, చెక్కలను, ప్రకృతి సిద్ధమైన వస్తువులను మంటల్లో వేసి చెడును, ప్రతికూలతను దహించి కొత్తదనాన్ని స్వాగతించడం సంక్రాంతి పండగ సంప్రదాయమని తెలిపారు. ప్రతి ఒక్కరి జీవితాలలో వెలుగులు నిండాలని, పాడిపంటల్లో లాభాలు చేకూరాలని ఆశిస్తున్నానని ఆయన తెలిపారు. ఆయన వెంట వార్డు సభ్యులు గాయత్రి, ఆనంద్ కాలనీవాసులు యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## నిజామాబాద్ లో డిస్నీ లాండ్ ఎగ్జిబిషన్...

**సూర్య ఇందూరు**



నిజామాబాద్ లో డిస్నీ లాండ్ ఎగ్జిబిషన్ విశేషంగా ఆకట్టుకుంటోంది. సంక్రాంతి పండుగను పురస్కరించుకుని అలాగే రానున్న వేసవి కాలం దృష్టిలో పెట్టుకొని ఎగ్జిబిషన్ ఏర్పాటు చేశారు. ఈసారి కొత్త నిర్మాణాలు కళాత్మక సెట్టింగ్ లు ఆకట్టుకుంటున్నాయి. ఎంట్రన్స్ లోనే విమానం లోకి ఎక్కినట్టుగా ఒక ఎరోప్లైన్ సెటప్ నిర్మించారు. అందులో ఎడమవైపు నుంచి లోపలికి వెళ్లి చివరికి వెనుకవైపు ఎగ్జిబిషన్ లోకి దిగేలాగా ఏర్పాట్లు చేశారు. లోపలికి రాగానే అడవి సెటప్ స్పెషల్ ఎట్రాక్షన్ గా కనిపిస్తుండటంతో పిల్లలు ఎంజాయ్ చేస్తున్నారు. అందులో భారీ ఏనుగులు సింహాలు పులులు బొమ్మలు ఏర్పాటు చేశారు. అక్కడినుంచి మరింత లోపలికి వెళ్ళగానే భారీ వాటర్ ఫాల్స్ సెటప్ కనిపిస్తోంది. పై నుంచి నీళ్లు కిందకు దూకుతు న్నాయి. ఆపై చిల్డ్రన్ జోన్ షాపింగ్ లు ఉన్నాయి. రంగుల రాట్నం రంగు రంగుల లైట్లతో వెలిగిపోతోంది. చిల్డ్రన్ జోన్ లోని ఐటం లతో పిల్లలు బాగా ఎంజాయ్ చేస్తున్నారని నిర్వాహకుడు అల్తాఫ్ వెల్లడించారు. ప్రజలు సద్వినియోగం చేసుకుని ఆహ్లాదం పొందాలని కోరారు.

# అర్హులందరికీ ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందిస్తాం

## - గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అజయ్ రెడ్డి

**సూర్య నిజాంసాగర్**

గ్రామంలో అర్హత ఉన్న ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ ఫలాలను అందిస్తామని నర్సింగ్ రావు పల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అజయ్ రెడ్డి అన్నారు. మంగళవారం నర్సింగ్ రావు పల్లి గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం ద్వారా ప్రజలకు అందుతున్న సంక్షేమ ఫలాలు, పథకాల గురించి ప్రజలకు అర్థం అయ్యేలా అవగాహన కార్యక్రమం నిర్వహించి ప్రజలకు అర్థమయ్యేలా వివరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో పేద ప్రజలకు న్యాయం జరుగుతుంది అన్నారు. దీ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు బట్టి విక్రమార్క ల ఆదేశాల మేరకు నర్సింగ్ రావు పల్లి గ్రామంలో అమలవుతున్న గృహ జ్యోతి పథకం గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. రాష్ట్ర ప్రభుత్వం గృహజ్యోతి కార్యక్రమంలో భాగంగా అర్హులైన కుటుంబాలకు ప్రతి నెల 200 యూనిట్ల ఉచిత విద్యుత్ సదుపాయం అందిస్తున్న నేపథ్యంలో, గ్రామ నాయకులు ప్రజలకు పూర్తిస్థాయిలో అవగాహన



కల్పించేందుకు కరపత్రాలు పంపిణీ చేశారు. గృహ జ్యోతి పథకంతో పాటు ప్రభుత్వం ద్వారా ప్రజలకు అందుతున్న ఇందిరమ్మ ఇండ్లు పథకం, మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం పథకాల తోపాటు రాష్ట్ర ప్రభుత్వం ద్వారా ప్రజలకు అందుతున్న సంక్షేమ పథకాల గురించి గ్రామస్తులకు వివరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో అర్హత ఉన్న ప్రతి కుటుంబానికి సంక్షేమ ఫలాలు ఇంటికి చేరుతాయని ఆయన అన్నారు. పేద ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం అన్నారు. జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు సహాయ సహకారాలతో నరసింహారావు పల్లి గ్రామాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తామని ఆయన అన్నారు. జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లికార్జున్ సలహాలు సూచనలను తీసుకుంటూ ముందుకు కొనసాగుతాము అన్నారు. గ్రామ సర్పంచ్ అంజలిదేవి మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి తన లక్ష్యమని గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తాను అన్నారు. ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు సహాయ సహకారాలతో నిధులను తీసుకువచ్చి గ్రామంలో సిసి రోడ్లు, మురికి కాలువలను నిర్మిస్తామని అంతే కాకుండా గ్రామ అభివృద్ధికి అవసరమైన నిధులను ఎమ్మెల్యే సహకారంతో తీసుకువచ్చి గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తాను అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ కురుమ మల్గొండ, కామారెడ్డి జిల్లా ఎస్సీ సెల్ కన్వీనర్ గైని జగన్, వార్డు మెంబర్లు మాదిగి సాయిలు, బి. నాగ గౌడ్ కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు అభిషేక్, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు సుబ్బరి నారాయణ, మతమల్ల తుకారం, కిరణ్, మొత్తమాల అంజయ్య, సుబ్బురు శివకుమార్, లతోపాటు మహిళలు గ్రామస్తులు పాల్గొన్నారు.

## వైభవంగా గోదాదేవి కళ్యాణం.

**సూర్య మోపాల్**



నిజామాబాదు అర్బన్ సాయినగర్ 3లో గల పంచముఖి హనుమాన్ దేవాలయంలో బుధవారం గోదాదేవి కళ్యాణం అంగరంగా వైభవంగా జరిగింది. ఆలయ అర్చకులు సత్యనారాయణ పూజ కార్యక్రమాలు నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో వచ్చి కళ్యాణ మహోత్సవం లో పాల్గొన్నారు.అనంతరం ఆలయ కమిటి సభ్యులు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమం లో పిట్ల కృష్ణ మహారాజ్ (మల్లారం ఆశ్రమం)ఉదయ్ మహారాజ్ (యోగి ధర్మో రక్ష సమితి) ఆలయ కమిటీ సభ్యులు భక్తులు,తదితరులు పాల్గొన్నారు.

## గోవుల అక్రమ రవాణాపై చర్యలు తీసుకోవాలి...

**సూర్య బోధన్**

బోధన్ పట్టణ శివారులో గోవులను తరలిస్తున్న డిసిఎం ఢీకొని లంగడాపూర్ గ్రామానికి చెందిన అంజి మృతి చెందడంపై హిందూవాహిని నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. అక్రమంగా గోవులను తరలిస్తు ప్రమాదానికి కారణమైన వారిపై చర్యలు తీసుకోవాలని, మృతుడి కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. బాధ్యులను శిక్షించకుంటే ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. అక్రమ రవాణాను అరికట్టడంలో అధికారులు విఫలమవుతున్నారని మండిపడ్డారు.

## అయ్యప్ప స్వామి ఆలయంలో మాజీ జెడ్పిటిసి ప్రత్యేక పూజలు.

**సూర్య , నాగిరెడ్డి పేట్**



ఎల్లారెడ్డి లోని అయ్యప్ప స్వామి ఆలయంలో బుధవారం బోగి.సంక్రాంతి. కనుమ పండుగ సందర్భంగా మాజీ జడ్పిటిసిల ఫోరం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఉమ్మన్నగారి మనోహర్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పండుగ వాతావరణంలో ప్రతి ఒక్కరూ ప్రశాంతంగా ఉత్సవాలు జరుపుకోవాలని సూచించారు. రాష్ట్ర ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. అలాగే, రైతులకు పండించిన పంటలు సమృద్ధిగా పండాలని, రైతుల్లో చిరు నవ్వులు విరాజిల్లాలని భగవంతుని ఆశీర్వాదం అందాలని కోరారు.ఈ కార్యక్రమం , భక్తులు మాధుర్యంగా పాల్గొన్నారు.

## అంత్యక్రియలకు ఆర్థిక సహాయం

**సూర్య,భీమ్‌గల్**

నిరుపేద అంత్యక్రియలకు సర్వసమాజ్ కమిటీ అండగా నిలిచింది. పట్టణానికి చెందిన నిరుపేద బర్ల రేణుక బుధవారం చనిపోయింది. నిరుపేద కుటుంబం కావడం, వారి కుటుంబం ఆర్థిక పరిస్థితి తెలుసుకున్న సర్వసమాజ్ కమిటీ ఆర్థిక సహాయం చేసేందుకు ముందుకు వచ్చింది. సర్వసమాజ్ కమిటీ అధ్యక్షులు నీలం రవి మరియు ఉపాధ్యక్షుడు బర్ల మోహన్, కోశాధికారి కాపు కుమ్మరి హరీష్, రైటర్ పర్స నవీన్ రూపాయలు 5000 ఆర్థిక సహాయం మృతురాలి కుటుంబ సభ్యులకు అందజేశారు.

## గూడ్స్ వాహనాల్లో ప్రయాణం ప్రమాదకరం

### - కమ్మర్ పల్లి ఏఎస్ఐ జి. నరేందర్

**సూర్య కమ్మర్ పల్లి**



నిబంధనలకు విరుద్ధంగా గూడ్స్ వాహనాల్లో ( సరుకు రవాణా వాహనాల్లో ) ప్రయాణికులను తరలించడం చట్టరీత్యా నేరమని,ఇది అత్యంత ప్రమాదకరమని కమ్మర్ పల్లి ఏఎస్ఐ జి. నరేందర్ హెచ్చరించారు. నిజామాబాద్ పోలీస్ కమీషనర్ పి. సాయి చైతన్య ఆదేశాల మేరకు బుధవారం కమ్మర్ పల్లి మండల పరిధిలో గూడ్స్ వాహన డ్రైవర్లు మరియు ప్రజలకు ట్రాఫిక్ నిబంధనలపై ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఏఎస్ఐ నరేందర్ మాట్లాడుతూ సరుకు రవాణా కోసం కేటాయించిన వాహనాల్లో ప్రజలను తరలించడం వల్ల ప్రమాదాలు జరిగినప్పుడు ప్రాణనష్టం జరిగే అవకాశం ఎక్కువగా ఉంటుందనీ అన్నారు.గూడ్స్ వాహనాల్లో ప్రయాణించే వారికి ఇన్సూరెన్స్ వర్తించదని,తద్వారా బాధితులు ఆర్థికంగా కూడా నష్టపోతారని వివరించారు.వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలను ఖచ్చితంగా పాటించాలని,నిబంధనలు అతిక్రమిస్తే వాహనాలను సీజ్ చేయడంతో పాటు కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది,గూడ్స్ వాహన డ్రైవర్లు మరియు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప మకరజ్యోతి దర్శనం...

**సూర్య-నవీపేట్**



జ్యోతిస్వరూపుడిగా కొలువుదీరి భక్తులను కరుణించే అయ్యప్ప స్వామి మకర జ్యోతి దర్శనానికి ఆలయ కమిటీ సభ్యులు ఏర్పాట్ల బుధవారం పూర్తిచేసి. మండల కేంద్రంలో గల మార్కండేయ ఆలయం నుండి అయ్యప్ప దేవాలయం వరకు భక్తులు ఆభరణాలను ఊరేగింపుగా తీసుకెళ్ళు శశాంక్ జోషి చేతుల మీదుగా స్వామి వారికి ఇరుముడి అభిషేకం నిర్వహించి దివ్య ఆభరణాలతో ప్రత్యేకంగా అలంకరించి మకరజ్యోతి దర్శనాన్ని పూర్తిచేసుకుని, అయ్యప్ప స్వామిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు రామాగౌడ్, సంజీవ్ రెడ్డి మాట్లాడుతూ. మండల కేంద్రంలో అయ్యప్ప ఆలయ నిర్మించి 13 సంవత్సరాలు పూర్తి చేసుకున్నామని తెలిపారు. ప్రతి సంవత్సరం మకర సంక్రాంతి రోజు అయ్యప్పను పూజించి జ్యోతిని దర్శించుకునేందుకు మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని జ్యోతిని దర్శించుకుంటారని తెలిపారు. ఈ ఏడాది భోగి పండుగ నాడే మకర జ్యోతి దర్శనానికి ఏర్పాట్లు చేశామని అన్నారు. రాబోయే రోజుల్లో భక్తులు, వ్యాపారస్తులు ఆలయ అభివృద్ధికి సహకరించాలని సూచించారు. అయ్యప్ప ఆలయ కమిటీ తరఫున ప్రజలందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో లక్ష్మి కాంత్ రెడ్డి, ముత్తన్న, నరేందర్ రెడ్డి, కిషన్, నూనె శ్రీనివాస్, సూరిబాబు, లోకం నర్సయ్య, ఆలయ స్థలదాత బస్సీ, శివతాండ ఉప సర్పంచ్ జీవన్ తదితరులు పాల్గొన్నారు.

## జాతరకు హాజరైన బిజెపి రాష్ట్ర నాయకులు డా పైడి ఎల్లారెడ్డి

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



కామారెడ్డి జిల్లాలోని ఎల్లారెడ్డి నియోజకవర్గం గాంధారి మండలం చద్మల్ తండా ప్రజల ఆహ్వానమేరకు తండాలో నిర్వహించిన లక్ష్మమ్మ జాతరకు హాజరైనా బీజేపీ రాష్ట్ర నాయకులు డాఎం పైడి ఎల్లారెడ్డి . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇక్కడికి విచ్చేసిన భక్తులకు లక్ష్మమ్మ జాతర శుభాకాంక్షలు తెలియజేస్తూ ,ఎల్లారెడ్డి నియోజకవర్గం లో ఏ తండాలోనైనా, గ్రామంలోనైనా ఎవరికి అపద వచ్చిన నేను ముందుంటాను మీలో ఒక కుటుంబ సభ్యుడిగా భావించాలని వారు తెలియజేశారు, వారితో పాటు ఈ కార్యక్రమంలో గాంధారి మండలం బిజెపి అధ్యక్షుడు మధుసూదన్ , మాజీ మండల అధ్యక్షులు సాయిబాబా, చక్మల్ బూత్ అధ్యక్షులు రమేష్ , నాగిరెడ్డిపేట్ మాజీ ఎంపీపీ రాజదాస్ , బెజుగం చెరువు తండా సర్పంచ్ భాస్కర్, మరియు గ్రామ పెద్దలు తదితరులుపాల్గొన్నారు.

## కవులకు కళాకారులకు ప్రభుత్వం ప్రోత్సాహం ఇవ్వాలి

**సూర్య- బిక్కనూర్**



రాష్ట్రంలో కవులకు కళాకారులకు ప్రభుత్వం ప్రోత్సాహకాలు అందించాలని, బీసీ సంక్షేమ సంఘ జాతీయ అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యుడు ఆర్ కృష్ణయ్య చెప్పారు. బుధవారం మండల కేంద్రానికి చెందిన తెలంగాణ సిద్ధప్ప వరకవి ప్రోగ్రాం ఆర్గనైజింగ్ సెక్రటరీ అనంతవరపు నాగరాజు కృష్ణయ్యను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ట్రస్ట్ ఆధ్వర్యంలో చేపడుతున్న కార్యక్రమాలను వివరించారు. రాష్ట్ర సాంప్రదాయాలను, సంస్కృతిని కాపాడుతున్న కవులను, కళాకారులను ప్రోత్సహించేందుకు తన వంతుగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు

## మురికి కాలువలు శుభ్రం చేసిన పంచాయతీ పాలకవర్గం

**సూర్య,లింగంపేట్**



లింగంపేట్ మండలం నల్లమడుగు గ్రామంలో బుధవారం నూతన పంచాయతీ పాలకవర్గ సభ్యులు సర్పంచ్ తహసీన్ షరీఫ్ మురికి కాలువలను శుభ్రం చేసారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ భోగి పండుగ పురస్కరించుకొని గ్రామంలో ఉన్న మురికి కాలువలను శుభ్రం చేయాలని ఉద్దేశంతో సానిటిషన్ డ్రైవిలో భాగంగా మురికి కాలువను శుభ్రం చేయడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ ఆంజనేయులు యాదవ్, పాలకవర్గ సభ్యులు మెట్టు సావిత్రి,కొండ బాలమణి,కానుకుంట శ్రీనివాస్,కానుకుంట వెంకటేశం,కొండ రాజులు,కానకుంట సావిత్రి,బైండ్ల లక్ష్మి, పాల్గొన్నారు.

## నేడు వేల్పూర్ లో ముగ్గుల పోటీలు

**సూర్య వేల్పూర్**

సంక్రాంతి పండుగను పురస్కరించుకొని వేల్పూర్ మండల కేంద్రంలోని ముగ్గుల పోటీ సంబరాలు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఉదయం 9 గంటలకు స్థానిక జిల్లా పరిషత్ పాఠశాలలో ఇట్టి కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు. భీమా రాజలింగం భీమా మోహన్ గార్ల జ్ఞాపకార్థం ఇట్టి కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ముగ్గుల పోటీలలో గెలుపొందిన వారికి ప్రథమ బహుమతి 2000, రూపాయలు ద్వితీయ బహుమతి వెయ్యి రూపాయలు, తృతీయ బహుమతి 555, అలాగే పోటీలో పాల్గొన్న ప్రతి ఆడపడుచుకు ప్రోత్సాహ జ్ఞాపకాలు అందజేయడం జరుగుతుందని అన్నారు. పేరు నమోదు కొరకు శ్రీకాంత్ 846 486 7021 కు పేరు నమోదు చేసుకోవాలని కోరారు.

## ఘనంగా సంక్రాంతి పండుగ ముగ్గుల పోటీలు

**సూర్య కమ్మర్ పల్లి**



కమ్మర్ పల్లి మండలంలోని హసాకొత్తూర్ గ్రామంలో ఘనంగా సంక్రాంతి పండగను పురస్కరించుకొని బుధవారం గ్రామ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో శ్రీ వెంకటేశ్వర ఆలయంలో,మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు.ముగ్గుల పోటీల్లో పాల్గొని గెలుపొందిన మహిళలకు బహుమతులు గ్రామాభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో పంపిణీ చేశారు.మొదటి బహుమతి దర్పల్లి సంజన,రెండవ బహుమతి ముండ్ల వనిత,మూడవ బహుమతి భవిష్య రాణిలకు అందజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు బంగ్లా లింబాద్రి, ఉపాధ్యక్షుడు రాధారపు గంగాధర్, సెక్రటరీ కుందేటి సత్య నారాయణ సభ్యులు సాగర్,క్యాషియర్ ముగాల శ్రీను మరియు ఉపసర్పంచ్ ఏనుగు మనోహర్ తదితరులు పాల్గొన్నారు.